# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



శుక్రవారం | 10 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 6




# మోడీ మోసం బట్టబయలు

### కేంద్రంపై మంత్రి జగదీష్‌రెడ్డి మండిపాటు

- నకిరేకల్‌లో బిఆర్‌యస్ గూటికి భారీ వలసలు
- ముగ్గురు యంపిటిసిలు, ఉప సర్పంచ్, వారి అనుచరులు చేరిక
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి

**నకిరేకల్, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మోడీ మోసం బట్టబయలు అయ్యిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయత పేరుతో ఆయన దేశద్రోహానికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఒకరిద్దరికి దేశ సంపదను కట్టబెట్టేందుకు మోడీ సర్కార్ ప్రణాళికలు రూపొందించిందని ఆయన ఆరోపించారు. ఆ విషయాన్ని దేశప్రజలు గ్రహిస్తున్నారని సరయిన సమయంలో గుణపాఠం చెప్పేందుకు సన్నద్ధమౌతున్నారని ఆయన చెప్పారు. ఈ సాయంత్రం బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో నకేరేకల్ నియోజకవర్గ పరిధిలోని వందల మంది కాంగ్రెస్,సిపిఎం నాయకులు,కార్యకర్తలు బి ఆర్ యస్ లో చేరారు. ముగ్గురు యం పి టి సి లతో సహా ఓ ఉప సర్పంచ్, సిపిఎం సీనియర్ నేత పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. పార్టీలో చేరిన యం పి టి సి లలో చందుపట్ల యం పి టి సి ఇమడపాక లక్ష్మీ వెంకన్న, చందం పల్లి యం పి టి సి బోయిళ్ళ శేఖర్, ఈదులూరు యం పి టి సి తవిడబోయిన భవాని లతో పాటు నోముల ఉప సర్పంచ్ శ్రీనివాస రెడ్డి సిపిఎం సీనియర్ నేత భీమన బోయిన యాదగిరి తదితరులు ఉన్నారు. నకేరేకెల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి మంత్రి జగదీష్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి అహ్వానించారు.అనంతరం మంత్రి జగదీష్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ యావత్ భారతదేశానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శరణ్యమన్నారు.మోడీ పై విశ్వసనీయత కొల్పొయిన దేశ ప్రజలు ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు బి ఆర్ యస్ వైపు చూస్తున్నారన్నారు.కొత్తగా ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో సాగుతున్న పాలనపై దేశ ప్రజలకు నమ్మకం ఏర్పడిందన్నారు.వ్యవసాయ రంగం తో పాటు విద్యుత్,సాగు నీరు,త్రాగునీరు రంగాలలో సాధించిన విజయాలతో పాటు ఇక్కడ అమలౌతున్న సంక్షేమ పథకాలపై ఆసక్తిని పెంచుకున్న దేశ ప్రజలు రేపటి ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనీ బి ఆర్ యస్ పార్టీకి పట్టం కట్టేందుకు ఉద్యుక్తులవుతున్నారని మంత్రి జగదీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. యింకా ఈ కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.


మహిళల ఆర్థిక పురోగతి, సాధికారతకు
సహకారం అందించాలిః కలెక్టర్ పమేలా సత్పతి
6 లో


# కేసీఆర్ పాలన అంతా మోసపూరితం

- ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు
- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోస్యం



**నల్గొండ, ఫిబ్రవరి 9(మనం ప్రతినిధి) :** తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలన అంతా మోసమని విమర్శించారు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నల్గొండలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తర్వలో నాలుగు జిల్లాల్లో తాను యాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. బైక్ యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నామని.. తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఏం చేశారని ప్రజలను అడుగుతామని చెప్పారు. ''మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా? ఉద్యోగాలు వచ్చాయా? ఎన్ని ఇళ్లు కట్టారు? ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారు?'' కేసీఆర్ హామీలు ఎన్ని అమలయ్యాయో ప్రజలనే అడిగి తెలుసుకుంటా మన్నారు. ఏఎంఆర్పీ కాలువ సొరంగం తీసి.. 500 కోట్లు ఖర్చు పెడితే బంగారుమయం అవుతుందని.. కానీ, చేయడం లేదని మండిపడ్డారు కోమటిరెడ్డి. ఈసారి ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ లో జరగాల్సి ఉందని.. అయితే.. కేసీఆర్ అప్పటిదాకా ఆగే అవకాశం లేదన్నారు. ఎందుకంటే, ఆ తర్వాత కొన్ని నెలలకే సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో రాష్ట్రపతి పాలన విధిస్తారేమో అని ముందే కేసీఆర్ ఎన్నికలు వెళ్లొచ్చని అంచనా వేశారు. ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్ లో ఎలాంటి విభేదాలు లేవన్న ఎంపీ.. బీఆర్ఎస్ లోనే గందరగోళం నెలకొందని విమర్శించారు. ఇక తనపై విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ పాలన.. పైన పటారం లోన లొటారంలా ఉంటుందని ఆరోపించారు. బడ్జెట్ అంతా బోగస్ అని విమర్శించిన కోమటిరెడ్డి.. కేసీఆర్ గత బడ్జెట్ నే పూర్తిగా ఖర్చు పెట్టలేదన్నారు. అప్పులు వచ్చే పరిస్థితి లేదని కేటాయింపులు జీతాలకు, వడ్డీలకే సరిపోతున్నాయని చెప్పారు. 5 లక్షల కోట్ల అప్పు చేశారని.. దానికి వడ్డీ కట్టడమే 6లో...

# పెద్దగట్టు జాతర వేడుకలు ముగింపు

- ఐదోవ రోజు చివరి ఘట్టంతో తరలించిన స్వామి మకర తోరణం
- ముందస్తు ప్రణాళికలతో విజవంతం
- ఊపిరి పిల్చుకున్న పోలీస్ యంత్రాంగం, అధికార సిబ్బంది
- భద్రతల నడుమ కొనసాగుతున్న హుండీ లెక్కింపు ప్రక్రియ
- విధులు నిర్వహించిన సిబ్బందికి కలెక్టర్ అభినందనలు





**సూర్యాపేట ఫిబ్రవరి 09 మనం ప్రతినిధిః** పెద్ద గట్టు లింగమంతుల స్వామి జాతర గురువారం చివరి రోజు కావడంతో భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆఖరి రోజు మకర తోరణం పట్టణంలోని గొల్ల బజార్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించి, తరలించిన యాదవసోదరులు. పెద్దగట్టు వేడుకలు విజయవంతంగా ముగియడంతో అటు పోలీస్ యంత్రాంగం, అధికారులు, సిబ్బంది ఊపిరిపిల్చుకున్నారు. ముందస్తు ప్రణాళితో పోలీసుల ప్రతిష్టత్మకమైన బందో బస్తును ఏర్పాటు చేసి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వేడుకల ను ముగిసేలా చూడటంలో తమ వంతు పాత్రను పోషించారు. అదేవిధంగా గత 5 రోజుల నుండి మున్సిపల్, శానిటరీ, విద్యుత్, త్రాగునీరు, వైద్య సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొని పెద్దగట్టు జాతర వేడుకలను ప్రశాంత వాతవరణంలో జరిగేలా కృషి చేశారు. జాతర మొదటి నుండి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ 6లో...

# ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీలను అడ్డుకుందాం

## – రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకుల పిలుపు



**మునుగోడు, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** మునుగోడు మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ ఏర్పాటు కారణంగా ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురవడంతోపాటు వ్యవసాయ పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని ఫార్మా కంపెనీలను అడ్డుకునే బాధ్యత ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల రాజకీయ పార్టీల నాయకుల బాధ్యతని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు మండలానికి పై భాగంలో ఉన్న కిష్టాపురం లో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం మూలంగా ఇప్పర్తి, కోతులారం, గుజ్జ, పలివెల, చీకటిమామిడి, ఎల్గల గూడెం, రావి గూడెం, జక్కల వారి గూడెం, మునుగోడు, దుబ్బకాలువ, కొరటికల్లు, తాళ్ల వెళ్లాముల, కవలాపురం, ఊకొండి, సింగారం, పులిపల్పుల, కలవలపల్లి, గూడపూర్ గ్రామాల్లో త్రాగునీటి వసతులు పూర్తిగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు ఫార్మా కంపెనీ అనుమతులు రద్దయేంతవరకు పోరాటానికి సిద్ధమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎంపీపీ కర్నాటి స్వామి మాట్లాడుతూ ఫార్మా కంపెనీ ఏర్పాటుతో మునుగోడు మండలం కాలుష్య కోరల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని పార్టీలకతీతంగా అడ్డుకునేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ నెల 16న మునుగోడు మండల కేంద్రంలో చేపట్టనున్న ఫార్మా కంపెనీ వ్యతిరేక ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య, సిపిఎం నాయకులు చాపల మారయ్య, కాంగ్రెస్ నాయకులు మారగోని అంజయ్య,బిజెపి నాయకులు జాల వెంకన్న , తాటికొండ సైదులు, సర్పంచులు మిర్యాల వెంకన్న, గుర్రం సత్యం, జక్కల శ్రీను,గుర్రాల పరమేష్, ఎంపిటిసిలు భీమనపల్లి సైదులు,పాలగోని సైదులు, బొలుగురి లింగయ్య, ఈద శరత్ బాబు, యాదయ్య, గురజ రామచంద్రం, కర్నాటి లింగయ్య,రామచంద్రం, సత్యనారాయణ, పుల్కరం సైదులు, టి వెంకటేశ్వర్లు, చాపల శ్రీను, కైలాస్, ఆనగంటి కృష్ణ, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన

**మర్రిగూడ, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** మర్రిగూడ మండలంలోని కొట్టాల గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, హెల్త్ చెకప్స్, ఇమ్యూనైజేషన్ పలు జాగ్రత్తలపై సూచనలు చేస్తూ వారికి అహగాన కల్పించారు. అనంతరం బాలింతలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పద్మ , అంగన్వాడి ఉపధ్యాయురాలు రజిత, ఆశ వర్కర్ దుర్గమ్మ గర్భిణీ స్త్రీలు, బాలింతలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మెగా జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

**కేతేపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్లో ఈ నెల 12న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో ఉద్దీపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్లు కేతపల్లి మండల కేంద్రంలో కేతపల్లి మాజీ ఎంపీపీ గుత్తా మంజుల మాధవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....12 తారీఖున జరిగే మెగా మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిరుద్యోగ యువతీ,యువకులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సుమారు 80 కంపెనీలతో నిర్వహించే మెగా జాబ్ మేళాలో ఏడవ తరగతి నుండి పీజీ చదువుకున్న విద్యార్థుల వరకు అవకాశం ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కేతపల్లి సర్పంచ్ జటంగి ముత్తమ్మ,నాయకులు ఎల్ల ప్రవీణ్ కుమార్,జాన్ రెడ్డి, వీరాచారి, పరశురాములు, వెంకట్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ బీజేపీ కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలి



**చిట్యాల, ఫిబ్రవరి 9 (మనం న్యూస్):** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామం లో భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి చిట్యాల మండల ఇంచార్జ్ వేదాంతం గోపీనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బీజేపీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి సమావేశానికి హాజరైనారు. బిజెపి చిట్యాల మండలం ఇంచార్జ్ గోపీనాథ్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీ పటిష్టత కోసం బూత్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి ఆ పథకాల పైన అవగాహన కల్పిస్తూ బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ బూత్ కమిటీ సమావేశంలో తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు మన యొక్క కేంద్ర ప్రభుత్వ పథకాలను అందేలాగా ప్రచార కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి యొక్క సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండే విధంగా, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరే విధంగా మన బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉరుమడ్ల భారతీయ జనతా పార్టీ 91వ బూత్ కమిటీ అధ్యక్షులుగా ఉయ్యాల లింగస్వామి, 92వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఈదుల పవన్, 93వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మకంటి రాము ముదిరాజ్ ను నియమించడం జరిగింది. ఈ బూత్ కమిటీలు 22 మందితో సభ్యులతో అన్ని వర్గాల వారిని కలుపుకొని కమిటీలు వేసి పూర్తి చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీలో కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. ఇట్టి బూత్ కమిటీలు ఉరుమడ్ల గ్రామ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనునిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పట్ల పరిష్కార దిశగా అడుగులు వేస్తూ కమిటీ సభ్యులు తోడ్పాటు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు ఇస్తారు, పల్లపు బజారు, పాలకూరి వెంకన్న, జన్నపాల జగన్, పాకాల అర్జున్, పల్లపు లింగయ్య, గుంటోజు పవన్, పల్లపు వెంకటేష్, బొడ్డు రాము, కొండ మహేష్, పల్లపు లక్ష్మమ్మ, పల్లపు ఎల్లమ్మ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు చెల్లించాలి



**వేములపల్లి, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్య అన్నారు. మండలంలోని రావులపెంట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడుతూ దేశంలోనే ధనిక రాష్ట్రంగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రం,నేడు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించలేని అత్యంత దయనీయ స్థితిలో బాధల తెలంగాణగా మారింది అని అన్నారు. తొమ్మిదో తారీఖున అందించే జీతాలతో కుటుంబ అవసరాలతో పాటు ,పిల్లల ఫీజులు బ్యాంకు రుణాలు చెల్లించక తీవ్ర ఇబ్బందులు ఉద్యోగులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు అందించే జీతాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలి జగన్మోహన్, ఏలేటి వినోద్ కుమార్ ,కుంచారపు శ్రీధర్ కుమార్, లగిశెట్టి చైతన్య లత ,నల్ల మేకల వెంకయ్య, చాడ విజయనిర్మల, వీరయ్య పాల్గొన్నారు

# ఆల్ ఇండియా బంజార సేవాసంఘ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**నల్లగొండ, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** ఆల్ ఇండియా బంజార సేవాసంఘ్ జిల్లా నూతన కమిటీని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ట్రెజ్రార్స్ ఇస్లావత్ రాంచందర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానావత్ బాబురావు నాయక్ లు గురువారం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రకటించారు.నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గం ప్రకటించినారు.జిల్లా అధ్యక్షులు ఆంగోతు ప్రవీణ్ నాయక్, ఉపాధ్యక్షులు దేవరకొండ కు చెందిన రామావత్ గోపాల్ సింగ్, నాగార్జునసాగర్ కు చెందిన జటావత్ రవినాయక్, మునుగోడు కు చెందిన మెగావత్ బాషనాయక్,మిర్యాలగూడ కు చెందిన కుర్ర. శ్రీనునాయక్,ధనావత్ రాజానాయక్, సపావత్ చంద్రమౌళి, రాత్లావత్ మాణికి బాయి,ప్రధానకార్యదర్శులు వాంకునావత్ బిక్కునాయక్, పానుగోతు రవినాయక్, లావుడ్య శ్రీహరినాయక్, జిల్లా న్యాయవిభాగం, అడ్వాజర్ ఇస్లావత్ భద్రునాయక్, కార్యదర్శులు ముడావత్ బాలాజీనాయక్, ధనావత్ సైదానాయక్, రమావత్ నారాయణ నాయక్, ముడావత్ జగ్గుబావోజీ, ఆంగోతు విజయ కుమార్, కేతావత్ రవీందర్ నాయక్, కార్యనిర్వాహక కార్యదర్శులు రమావత్ శంకర్,ముడావత్ రేఖ్యానాయక్, రమావత్ జవహర్ లాల్, సహాయ కార్యదర్శి రమావత్ రవినాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ప్రకటించారు అనంతరం నూతన కమిటీని శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరిడెంట్ లచ్చు నాయక్,హేమా నాయక్ , లాలునాయక్, నరసింహ నాయక్, రవి నాయక్, లచ్చు నాయక్, కౌన్సిలర్ ప్రదీప్ నాయకులు కమిటీని అభినందించారు.

# హాలియాలో భారత్ జోడో యాత్ర



**హాలియా, ఫిబ్రవరి 9 (మనం న్యూస్) :** భారత్ జోడో యాత్రలో భాగంగా ఈరోజు హాలియా మున్సిపాలిటీ 11వ వార్డు, వీరయ్య నగర్, నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జై వీర్ రెడ్డి అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీకి మరల అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఉంటేనే ప్రతి పేదవాడికి పక్కా గృహాలు, రైతుకు పండించిన పంటకి సరైన మద్దతు ధర, సకాలంలో ఉద్యోగం నోటిఫికేషన్లు వస్తాయని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం కొనసాగించడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు ,మహిళా నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు పాల్గొన్నారు.

## రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలి



**నడిగుడెం ఫిబ్రవరి 09 మనం న్యూస్:** జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కొండపెల్లి ఆంజనేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో ఎమ్మార్పిఎస్, ఎఎమ్మెస్సి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.... ఈ నెల 13న ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే జాతీయ రహదారి దిగ్బంధం 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేపడాతనని హామి ఇచ్చి బిజెపి కాలయాపన చేసిందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ రహదారి దిగ్బందం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో బారీ ఎత్తున ఎమ్మార్పిఎస్, ఎఎమ్మెస్సి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిట్టగడుపుల మోషా, నవీన్‌కూమార్, నాగారాజు, ఈదయ్య, ఉపేందర్, మధు, యేసోబు, తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ



**నడిగుడెం ఫిబ్రవరి 09 మనం న్యూస్:** ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామచంద్రపూరం గ్రామానికి చెందిన అబ్దుల్ గని, షరీఫ్‌ల కుటుంబ సభ్యులను రాష్ట్ర సాహిత్యాకాడమి చైర్మన్ జూలురి గౌరి శంకర్ గురువారం పరామర్శించాారు. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు దుర్మణం పాలు కావడం కుటుంబాలకు తీరని లోటని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఖలీల్, అమౌద్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి: సంకినేని



**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 09 మనం న్యూస్:** బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్రావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గోని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలనను పారద్రోలడానికి ఈ నెల 15 నుండి సూర్యాపేట నియోజకవర్గంలో నిర్వహించే ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమాన్ని చేపట్టి అధికార బిఆర్ఎస్‌ను ఎండగడతానని పేర్కోన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను గురించి ప్రజలకు వివరిస్తామని, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలు విసిగిపోతున్నారని విమర్శించారు. ప్రజాగోస బిజెపి భరోసా పట్టణ కన్వీనర్‌గా కట్కూరి కార్తిక్, సభ్యులు వల్దాస్ దేవేందర్, ఆరూరి శివ, కొండేటి ఏడుకొండలు, మీర్ అక్బర్, సంతోష్, శుషిందర్‌రెడ్డి, ఫణి, వెంకన్న, సంజీవ, పరుశురాములు, గణేష్, సలీం, చల్లమల్ల నరసింహ, కర్నాటి కిషన్, సలిగంటి వీరేంద్ర, పల్సమల్సూర్, తదితరులు పాల్గోన్నారు.

## షేక్ ఫారూక్ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట టౌన్ ఫిబ్రవరి 09 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ ఫారూక్ జన్మదిన వేడుకలను గురు వారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్లైఓవర్ నందు పార్టీ కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇలాంటి పుట్టినరోజులను మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని సేవ కార్యక్రమాలను ఆయన నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవన్, సమీర్, మహర్షి, ప్రేమ్, సిద్దు, రితిన్, ఇయాన్, రాజు, సౌరబ్, తదితరులు పాల్గోన్నారు.

## ఆడపిల్లలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 09(మనం న్యూస్):** ఆడపిల్లలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వమని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. గురువారం జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం వీకే గార్డెన్స్‌లో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తహసిల్దార్ యాదగిరిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారం బీజేపీదే

### – బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి



**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో 2023 అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమని, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా వ్యతిరేఖ విధానాలపై పోరాడాలని జిల్లా బీజేపీ అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అన్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి మాట్లాడుతూ.... ఈనెల 10–25 వరకు బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపువేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహించనున్న కార్నర్ మీటింగ్ సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండాను ఎగురవేయాలని బూత్‌స్థాయి నుండి బీజేపీని బలోపేతం చేసి తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతర పోరాటాలు చేసి ప్రధానిమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 3500కోట్ల రూపాయల అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో కాలం చెల్లిందన్నారు. బీజేపీ కార్నర్ మీటింగ్‌లను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, ప్రధాన కార్యదర్శి అక్కిరాజ్ యశ్వంత్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు అంబల్ల నరేష్, జిల్లా కార్యదర్శి తోట శేషు, గుండెబోయిన వీరబాబు, అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, బాల వెంకటేశ్వర్లు, కీత శ్రీను, లింగరాజు, అంజయ్య, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సోమరాజు, రంగనాయక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హుజూర్‌నగర్,ఫిబ్రవరి9,మనంన్యూస్:** అందత్వ నిర్మూలన కోసమే ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని చేపడుతుందని ప్రజలు ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ వేముల వరలక్ష్మినాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని 7వ వార్డు పరిధిలో వాసవికన్యకాపరమేశ్వరి భవన్‌లో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిభిరాన్ని వార్డుకౌన్సిలర్ వేముల వరలక్ష్మినాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజలు కంటివైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని, 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు నిర్వహించుకుని వారికి అవసరమగు శస్త్రచికిత్సలు నిర్వహించి కళ్ళాద్దాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల వెంకన్న, సులువ చంద్రశేఖర్, బాలరాజ్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## అధికారులు సమన్వయంతో పని చేయాలి

### – ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్, ఫిబ్రవరి 9, మనం న్యూస్:** అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధిహమీ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలంకు మంజూరైన ఈజీఎస్, ఎస్‌డిఎఫ్, సీడీపీ, ఎంపీ ల్యాడ్స్, 15వ ఆర్థికసంఘం నిధుల ద్వారా జరిగే పనులు పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శాంతకుమారి, ఎంపీవో ఎస్‌కే. మౌలానా, ఏఈజీ సాయిరాం, సీనియర్ అసిస్టెంట్ నర్సిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ వేణుగోపాలసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

### – వైభవంగా ఉత్సవమూర్తులకు పవళింపు సేవ



**హుజూర్‌నగ ర్,ఫిబ్రవరి9,మనంన్యూస్:** ఈనెల 1నుండి వైభవంగా జరుగుతున్న ఫణిగిరి సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. స్థానిక శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించ అద్దాల మండపంలోవేదపండితుల ఆధ్వర్యంలో పాటలు పాడుతూ పవళింపు సేవ కార్యక్రమం కన్నుల పండువగా అశేష భక్త నడుమ నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఆలయంలో అన్నమాచార్య ప్రాజెక్టు టీటీడీ వారిచే నిర్వహించిన హరికథాగానం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈవో గుజ్జుల కొండారెడ్డి ఆధ్వర్యంలో కళాకారులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నర్సింహా చార్యులు, భాస్కరా చార్యులు, మురళీ చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, కళాకారులు కంబాల శ్రీనివాస్, దామోదర చార్యులు, లక్ష్మీనారాయణ, ఇందిరా, సుజాత, ఆలయ అభివృద్ధికమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

### – మండల పశువైద్యాధికారి నాగేంద్ర



**గరిడేపల్లి, ఫిబ్రవరి 9, మనం న్యూస్:** మండల వ్యాప్తంగా పాడి రైతులు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పక వేయించాలని మండల పశువైధ్యాధికారి డా. సిహెచ్. నాగేంద్ర అన్నారు. గానుగబండ గ్రామంలో గురువారం 4నుండి 8నెలల వయస్సు ఉన్న ఆడ దూడలకు బ్రూసెళ్ళ వ్యాధి నిరోధక టీకాలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా డా. నాగేంద్ర మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించా లన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శేఖర్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక పురోగతి, సాధికారతకు సహకారం అందించాలి

## – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, ఫిబ్రవరి9(మనం న్యూస్):** మహిళల ఆర్థిక పురోగతి, సాధికారతకు సహాయం అందించాలని, జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహాయ పడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వి హబ్ ప్రతినిధి బృందాన్ని కోరారు. గురువారం కాన్ఫరెన్సు హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఉమెన్ ఎంట్రపెన్యూర్స్ హబ్ వి హబ్ సిఇఓ దీప్తి ఆధ్వర్యంలో నలుగురు సభ్యులు గల బృందం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిశారు. వి హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాలను దీప్తి కలెక్టర్‌కు వివరించారు. మహిళలు నిర్వహించే స్టార్టప్‌లకు అన్ని రకాలుగా అండగా నిలబడటం, భాగస్వామ్యం కావడం, మెంటార్‌గా మార్గ నిర్ధేశం చేయడం, నిధులు సమకూర్చడం వంటి పనులతో మహిళా సాధికారతపై పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు రాబోయే మూడు సంవత్సరాల్లో విద్యాబోధనలో మార్పుతేవడానికి, ఒకేషనల్ కోర్సులలో స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాలకు సహకారం అందించాలని కోరుతూ అందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, సెక్టోరియల్ అధికారి ఆండాలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చిత్రపటానికి పాలాభిషేకం

## .......గొడుకొండ్ల గ్రామాభివృద్ధికీ నిధులు మంజూరు చేసినందుకు ప్రజలు హర్షం



**చింతపల్లి ఫిబ్రవరి 9(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్‌లో ని హైవేకు ఇరువైపుల రెండు మురికి కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు చేయుటకు దేవరకొండ ఎమ్మెల్యేరమావత్ రవీంద్రకుమార్ చేసిన కృషికీ బీఆర్ఎస్ శ్రేణులు గురువారం ఉడిపిహోటల్ సమీపంలో చిత్రపటానికిపాలాభిషేకం చేశారు. ఈ మేరకు పలువురు నాయకులు మాట్లాడుతూ.....గొడుకొండ్ల గ్రామంలో సీసీ రహదారులకోసం, సెంటర్ లైటింగ్, తాగునీటి సరఫరా కోసం ట్యాంకుల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దు టకు చేస్తున్న కృషి ఆమోఘమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాదేపల్లి పులిరాజ్ గౌడ్, మాస భాస్కర్, గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహ, కొప్పుల రాములు, కట్కూరి నారాయణ, కాశగోని యాదయ్య, గనగోని ఆశోక్‌యాదవ్, గడ్డం శేఖర్, మల్లోజు గోపి, ఎండి.అజీం, బాదేపల్లి లాలుగౌడ్, నేనావత్ సుమన్, ఇలియాస్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

# 'అప్రకటిత కోతలతో ఇబ్బందులు'

**చింతపల్లి ఫిబ్రవరి 9(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అప్రకటిత విద్యుత్తు కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ప్రకటించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్తు కోతలు విధిస్తుండటం వల్ల చిరువ్యాపారులు, సామాన్యప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొడుకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో గురువారం సాయింత్రం 4 గంటలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడం జరిగింది. నెలసరి బిల్లులు వసూల్లు చేయడంలో శ్రద్ధ చూపిన అధికారులు సరఫరా విషయంలో పూర్తిగా విఫలమవుతున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.విషయంపై స్థానికులు ఏఈకీ ఫోన్ చేయడంతో స్విచ్ ఆఫ్ అని రావడం జరిగింది.దీంతో పాటు లైన్‌మెన్‌కు కాల్ చేస్తే ఎత్తి గంట పాటు ఇన్‌కమింగ్ సేవలు నిలిచిపోయాయని మీడీయాకు తెలిపారు. ఏదీ ఏమైనప్పటికీ అధికారుల సమన్వంతో పని చేసి కోతలు ఎత్తివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కొండల్ ఎన్నిక



**చింతపల్లి ఫిబ్రవరి 9(మనం న్యూస్):** చింతపల్లి మండలం ప్రెస్ క్లబ్ నూతన కమిటీని సభ్యులు గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కొల్కులపల్లి కొండల్ , గౌరవ అధ్యక్షులుగా జి.వెంకటేశ్వర్లు (బాబు), పుప్పాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా ఎ.రాధకృష్ణ, కోశాధికారిగా పోల ఆశోక్, ఉపాధ్యక్షులుగా మొక్తాల శేఖర్ ముదిరాజ్, కేశగోని పరమేష్ గౌడ్, సహాయ కార్యదర్శులుగా జెల్లా నరసింహగౌడ్, కే.వెంకటేష్ తదతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు కొండల్ మాట్లాడుతూ......సమాజంలో పత్రిర రంగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించేందుకు కృషి చేసి సమస్యల సాధన కోసం సంఘటితం కావాలన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి : కలెక్టర్

**నల్గొండ, ఫిబ్రవరి 9(మనం ప్రతినిధి) :** వరి పంటనే కాకుండా లాభదాయకమైన ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి అన్నారు.గురువారం నల్గొండ మండలం జి.కె అన్నారం గ్రామం లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న శ్యామల రైతు వ్యవసాయ క్షేత్రం ను,కనగల్ మండలం చర్ల గౌరారం లో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న విజయనాథ్ రెడ్డి రైతువ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి ఆయిల్ ఫాం పంట సాగు వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఉద్యాన వన శాఖ అధికారులు,రైతులు ఆయిల్ ఫాం పంట యొక్క సాగు వివరాలు జిల్లా కలెక్టర్ కు వివరించారు.జిల్లాలో ఆయిల్ ఫాం సాగు కు అనుకూలమైన నేలలు వున్నందున నీటి వసతి ఉన్న రైతు లు రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగుకు మొక్కలు,ఎరువులు,డ్రిప్ పరికరాల కు కల్పిస్తున్న రాయితీ లు వినియోగించు కుని వరి పంట తో పాటు లాభ దాయక మైన ఆయిల్ ఫాం సాగు కు ముందుకు రావాలని కోరారు.

**కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్**

నల్గొండ పట్టణం లో ఓల్ సిటీ గాంధీ పార్క్ లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి సందర్శించారు. శిబిరం నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. నేత్ర పరీక్షలు చేయించుకునేందుకు ప్రతి రోజు ఎంత మంది వస్తున్నారు, కంటి అద్దాలు, మందులు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.

# కేసీఆర్ పాలన అంతా మోసపూరితం

(మొదటి పేజీ తరువాయి)

సరిపోతోందని విమర్శించారు. జగదీష్ రెడ్డి సొంత ఊరులో మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదన్న ఎంపీ.. ఈ విషయం తెలిసి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేద్దామని చూస్తే బెదిరింపులకు పాల్పడ్డారని అన్నారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని.. ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నట్టు వివరించారు. స్థానిక విద్యాసంస్థల్లో సరైన వసతులు లేకపోవడంతో సొంత ఖర్చుతో వాటిని సమకూర్చుతున్నానని చెప్పారు. మహిళా జూనియర్ కాలేజీలో విద్యార్థులు ఒకటే బాత్రూంతో ఇబ్బంది పడుతుంటే కొత్తవి కట్టించామని తెలిపారు. ఆ అమ్మాయిల దగ్గరకి వెళ్తే తాను ఏం చేశానో చెప్తారని తనపై విమర్శలు చేసేవారికి చురకలంటించారు. హైదరాబాద్, విజయవాడ రోడ్డు విస్తరణపై కేంద్రంతో చర్చలు జరిపానని.. అక్కడ తమ ప్రభుత్వం లేకపోయినా మాట్లాడి రోడ్లను అభివృద్ధి చేయించానన్నారు. తనపై విమర్శలు చేసేవారికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్న వెంకట్ రెడ్డి.. రాజశేఖర్ రెడ్డి హయాంలో బ్రిడ్జి తెప్పించానని గుర్తు చేశారు. అలాగే, మహాత్మాగాంధీ యూనివర్సిటీ తీసుకొచ్చానన్నారు. ఫ్లోరైడ్ నీళ్లతో బాధ పడుతున్నాం.. గ్రౌండ్ వాటర్ లేదని సొరంగం కోసం ఆనాడు శంకుస్థాపన చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. వంద కోట్ల రోడ్డు వేసి తానేం చేశానని అడుగుతారా? సిగ్గుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. శివాజీ నగర్ చౌరస్తాలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేశామని.. కొత్త కాలనీలు తప్ప మిగిలిన అన్నింటికీ రోడ్లు వేయించింది తాను కాదా అని ప్రశ్నించారు.

# పెద్దగట్టు జాతర వేడుకలు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ వెంకట్రావుల సలహాలు సూచనలతో ప్రణాళికలను వేసుకుంటు మొక్కులు తీర్చుకునేందుకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు మంత్రి, కలెక్టర్ తమ తోడ్పాటు అందించారు. ప్రశాంత వాతవరణంలో వేడుకలు ముగించిన వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి పోలీస్ యంత్రాంగానికి జిల్లా కలెక్టర్ అభింనదనలు తెలిపారు.

**కొనసాగుతున్న హుండీ లెక్కింపు**

పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయ హుండీ లెక్కింపును గురువారం గుట్టపై ఆర్డీఓ రాజేంద్ర కూమార్, దేవాదయ శాఖ సహాయక కమీషనర్ మహేందర్‌కూమార్, చైర్మన్ కోడి సైదులు, స్థానిక కౌన్సిలర్ జాటోతు లక్ష్మీ, ఎమ్మార్వో చివ్వెంల, నాలుగోవార్డు మెంబర్ సిబ్బంది, ప్రింట్, ఎలక్ట్రానిక్‌ల సమక్షంలో భక్తుల కానుకల హుండీని లెక్కించడం కొనసాగుతుంది. ప్రస్తుత సమాచారం మేరకు రూ. 25 లక్షల, 71వేయి, 249 లు, బంగారం 550 గ్రాములు, మిశ్రమ వెండి 458 గ్రాములు, ఇంకా క్వాయిన్స్ లెక్కపెట్టాల్సి ఉందని దేవాదయ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# బొడ్రాయి నాభిశిల ప్రతిష్టాపనకు 2లక్షల విరాళం



**ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 9(మనం న్యూస్) :** ఆత్మకూర్(ఎం) మండలంలోని గ్రామ బొడ్రాయి పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి కీ.శే వరకాంతం వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి వరకాంతం స్వర్ణలత ,వారి కుమారులు రాజేష్‌రెడ్డి, నవీన్‌రెడ్డిలు 2లక్షల రూపాయలు గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌కు గురువారం అందజేయడం జరిగింది. ఈ సంధర్బంగా సర్పంచ్ వరకాంతం వెంకట్‌రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బీసు చందర్‌గౌడ్, యాస లక్ష్మారెడ్డి, గ్రామ పెద్దలు, అఖిలపక్ష నాయకులు, పాలకమండలి సభ్యులు రచ్చ గోవర్ధన్, పోతగాని మల్లేశం, లోడి వెంకటయ్య, లోడి శ్రీను, కోరె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం-అన్నప్రాశన



**చింతపల్లి ఫిబ్రవరి 9(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని కుర్మేడ్, ఎం.మల్లేపల్లి, పి.కే.మల్లేపల్లి సాయిరెడ్డిగగూడెం గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గురువారం అక్షరభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ.....చిన్నారులకు సమతుల్యంగా పౌష్టికాహారం అందించి వారిని చైతన్యవంతులుగా తీర్చిదిద్దడానికి టీచర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాటకొండ రుద్రమాదేవీ నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, టీచర్లు ఎం.వసంత, అమృత, బాలకిష్టమ్మ, వెంకటమ్మ, దురేశ తదితరులు పాల్గొన్నారు.